ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది:12.04.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలుమహిళా

1. రిజర్వేషన్ చట్టాన్ని దానికి మూలంగా ఉన్న అసలైన స్ఫూర్తితో అమలు చేయాల్సిన సమయం ఆసన్నమైందని, 2029 లోక్‌సభ అసెంబ్లీ ఎన్నికలను మహిళా కోటాతోనే నిర్వహించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు
2. పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలలో శాసన సభ ఎన్నికల ప్రచారం తారాస్థాయికి చేరుకుంది.
3. అమెరికా ఇరాన్ మధ్య పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో సుమారు 21 గంటల పాటు జరిగిన చర్చలు ఎటువంటి ఒప్పందం కుదరకుండానే అర్ధాంతరంగా ముగిశాయి.
4. ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో ఈ రోజు లక్నో సూపర్ జెయింట్స్, గుజరాత్ టైటాన్స్ తోనూ, ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్ తోనూ తలపడతాయి.

------------------------------

**PM - WOMEN RESERVATION**

మహిళా రిజర్వేషన్ చట్టాన్ని దానికి మూలంగా ఉన్న అసలైన స్ఫూర్తితో అమలు చేయాల్సిన సమయం ఆసన్నమైందని, 2029 లోక్‌సభ అసెంబ్లీ ఎన్నికలను మహిళా కోటాతోనే నిర్వహించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంట్ మూడు రోజుల ప్రత్యేక సమావేశాలకు ముందు, లోక్‌సభ రాజ్యసభ పార్టీ నేతలకు రాసిన లేఖలో, 'నారీ శక్తి వందన్ అధినియం' అనే ఈ చట్ట సవరణలను ఏకగ్రీవంగా ఆమోదించడానికి సభ్యులందరూ కలిసి రావాలని మోదీ కోరారు. ఏప్రిల్ 11 నాటి తన లేఖలో ప్రధానమంత్రి మాట్లాడుతూ, విస్తృతమైన చర్చల అనంతరం దేశవ్యాప్తంగా నారీ శక్తి వందన్ అధినియాన్ని దాని నిజమైన

స్ఫూర్తితో అమలు చేయాలనే తాను విశ్వసిస్తున్నానని తెలిపారు. 2029 లోక్‌సభ  అసెంబ్లీ ఎన్నికలు మహిళా రిజర్వేషన్లతో జరగడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను పొడిగించారని, ఏప్రిల్ 16 నుండి 18 వరకు సభ ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళా రిజర్వేషన్ చట్టం అమలులోకి వస్తే లోక్‌సభ స్థానాల సంఖ్య 816కి పెరుగుతుందని, అందులో 273 స్థానాలు మహిళలకు రిజర్వ్ చేయబడతాయని వెల్లడించారు. లోక్‌సభ  రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే నిబంధనను 2023లో రాజ్యాంగ సవరణ ద్వారా తీసుకువచ్చారు.

**NSD**

**-------------------------**

**BJP – WHIP**

భారతీయ జనతా పార్టీ తన లోక్‌సభ రాజ్యసభ ఎంపీలందరికీ త్రీ-లైన్ విప్‌ను జారీ చేసింది. ఏప్రిల్ 16 నుండి 18 వరకు జరగనున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో తప్పనిసరిగా హాజరు కావాలని పార్టీ వారిని ఆదేశించింది. ఈ కాలంలో హాజరును తప్పనిసరి చేస్తూ, ఎటువంటి సెలవులు మంజూరు చేయబడవని పార్టీ స్పష్టం చేసింది. మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లుపై ప్రధానంగా దృష్టి సారించే ఈ మూడు రోజుల ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏప్రిల్ 16 నుండి ప్రారంభం కానున్నాయి. కేంద్ర మంత్రులు  సభ్యులందరూ ఈ మూడు రోజులూ సభలో ఉండాలని పార్టీ తన నోటీసులో పేర్కొంది. సభ్యులందరూ ఈ విప్‌ను ఖచ్చితంగా పాటించాలని  ఎటువంటి ఆటంకం లేకుండా తమ హాజరును నిర్ధారించుకోవాలని పార్టీ ఆదేశించింది.

**NSD**

**-------------------------**

**PM - TN BJP**

తమిళనాడులో అభ్యర్థుల గెలుపు కోసం రాజకీయ పార్టీల నేతలు రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా పర్యటిస్తున్నారు. వేసవి తీవ్రతను సైతం లెక్కచేయకుండా ప్రజలు భారీ సంఖ్యలో ప్రచార కార్యక్రమాలకు తరలివస్తున్నారు. సాయంత్రం వేళల్లో జరుగుతున్న రోడ్ షోలు, బహిరంగ సభలు ప్రజాస్వామ్య వేడుకలను తలపిస్తున్నాయి. పార్టీలు ఒకరిపై ఒకరు చేసుకుంటున్న

కొత్త ఆరోపణలు, ప్రత్యారోపణలు ప్రజల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. మరోవైపు, ఎన్నికల అధికారులు ప్రతి అభ్యర్థి చేస్తున్న ఖర్చులను నిశితంగా పరిశీలిస్తున్నారు.

**AIADMK నేతృత్వంలోని NDA కూటమి తరపున కేంద్ర మంత్రులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. DMK నేతృత్వంలోని కూటమి పార్టీలు రోడ్ షోలు, బహిరంగ సభల్లో ఐక్యంగా పాల్గొంటున్నాయి. మౌలిక సదుపాయాల కల్పన, సమాజంలోని అన్ని వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అందిస్తున్న సబ్సిడీ రుణాలు వంటి ప్రధాన పథకాల ద్వారా కేంద్ర ప్రభుత్వం తమిళనాడు ప్రజలకు నిరంతరం అండగా నిలుస్తోందని బీజేపీ నేతలు గుర్తు చేస్తున్నారు. అయితే, బీజేపీయేతర ప్రభుత్వాలకు తక్కువ ప్రాధాన్యత ఇస్తూ, రాబడిలో సరైన వాటా ఇవ్వడం లేదని DMK కూటమి బీజేపీపై ఆరోపణలు చేస్తోంది. అలాగే, రాష్ట్ర హక్కుల కోసం AIADMK** గళం విప్పడం లేదని వారు విమర్శిస్తున్నారు. **మరోవైపు, నటుడు విజయ్ నటుడు సీమాన్ రాష్ట్ర అభివృద్ధి కోసం అటు AIADMK, ఇటు DMK రెండు పార్టీలు కూడా ఏమీ చేయడం లేదని ఆరోపిస్తున్నారు. ఆల్ ఇండియా పురట్చి తలైవర్ మక్కల్ మున్నేట్ర కజగం నాయకురాలు శశికళ తన ప్రచారంలో మాట్లాడుతూ.. పళనిస్వామి నేతృత్వంలోని AIADMK జయలలిత ఆశయాలకు కట్టుబడి ఉండదని విమర్శించారు. ఆమె తన కూటమి తరపున మాజీ AIADMK మంత్రులను స్వయంగా AIADMK అభ్యర్థులపైనే పోటీకి దించారు.** ప్రధానమంత్రి  సీనియర్ బీజేపీ నాయకుడు నరేంద్ర మోదీ మాట్లాడుతూ, తమిళనాడులోని బీజేపీ కార్యకర్తలు రాష్ట్రంలో డీఎంకే (DMK) ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారని కొనియాడారు. సామాజిక మాధ్యమ వేదికగా స్పందించిన మోదీ, తమిళనాడు బీజేపీ కార్యకర్తలను అభినందిస్తూ.. రాష్ట్రం పట్ల ఎన్డీయే (NDA) ప్రభుత్వ అభివృద్ధి దార్శనికతను వివరించారు. రేపు సాయంత్రం జరగనున్న 'మేరా బూత్, సబ్సే మజ్బూత్ సంవాద్' కార్యక్రమంలో భాగంగా తాను బీజేపీ కార్యకర్తలతో నేరుగా సంభాషించనున్నట్లు కూడా మోదీ ఈ సందర్భంగా వెల్లడించారు.

**NSD**

**-------------------------**

**REV. MORN. IRAN US TALKS**

అమెరికా  ఇరాన్ మధ్య పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో సుమారు 21 గంటల పాటు జరిగిన చర్చలు ఎటువంటి ఒప్పందం కుదరకుండానే ముగిశాయి. చర్చలు లోతైనవిగా ఉన్నప్పటికీ, ఒప్పందానికి దారితీయలేదని అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ తెలిపారు. అణు ఆయుధాలను లేదా అణు తయారీ సామర్థ్యాన్ని ఇరాన్ కలిగి ఉండకూడదనే వాషింగ్టన్ డిమాండ్‌పై ఇరుపక్షాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడమే ఈ వైఫల్యానికి ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. తాము సరళమైన  చిత్తశుద్ధితో కూడిన ప్రతిపాదనలు చేసినప్పటికీ ఇరాన్ వాటిని అంగీకరించలేదని, ప్రస్తుతం ఇరాన్ ముందు ఒక అత్యుత్తమ తుది ప్రతిపాదనను ఉంచామని, దానిపై టెహ్రాన్ స్పందన కోసం వేచి చూస్తున్నామని ఆయన వెల్లడించారు.

**S/B – JD VANES**

అంతకుముందు ఇరాన్ ప్రభుత్వం 'X' వేదికగా స్పందిస్తూ, కొన్ని విభేదాలు పరిష్కారం కానప్పటికీ చర్చలు కొనసాగుతాయని సూచించింది. దశాబ్దాల కాలంలో ఇరు దేశాల మధ్య జరిగిన అత్యున్నత స్థాయి ప్రత్యక్ష చర్చలు ఇవే కావడం గమనార్హం. పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలను తగ్గించడానికి  అమెరికా-ఇరాన్ మధ్య ఒక నిర్మాణాత్మక అవగాహనను అన్వేషించడానికి ఈ చర్చలు ఒక కీలక దౌత్య ప్రయత్నంగా పరిగణించబడ్డాయి. పశ్చిమ ఆసియాలో కాల్పుల విరమణ, అమెరికా వద్ద ఉన్న ఇరాన్ ఆస్తుల విడుదల  హోర్ముజ్ జలసంధిపై చర్చలు ఈ సమావేశంలో ప్రధానాంశాలుగా ఉన్నాయి. ఈ చర్చల మధ్య అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ, ఇరాన్‌తో ఒప్పందం కుదిరినా కుదరకపోయినా పెద్ద తేడా ఏమీ ఉండదని వ్యాఖ్యానించారు. హోర్ముజ్ జలసంధిలో తమ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, అమెరికా ఇప్పటికే విజయం సాధించిందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ చర్చల్లో అమెరికా తరపున ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, జారెడ్ కుష్నర్ పాల్గొనగా.. ఇరాన్ తరపున పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బాకర్ కాలిబాఫ్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ  అలీ బాఘేరి-కానీ పాల్గొన్నారు. మరోవైపు, ఇజ్రాయెల్ ప్రధాని బెన్యామిన్ నెతన్యాహు ఒక వీడియో ప్రకటనలో మాట్లాడుతూ,

ఇరాన్‌పై తమ పోరాటం ఇంకా ముగియలేదని, అయితే ఇరాన్ అణు ఆశయాలను అడ్డుకోవడంలో ఇజ్రాయెల్ చారిత్రాత్మక విజయాలను సాధించిందని పేర్కొన్నారు. ఇరాన్ అణు ఆయుధాలను పొందేందుకు చేరువలో ఉండటం  భారీ స్థాయిలో క్షిపణులను తయారు చేసే సామర్థ్యం కలిగి ఉండటం వల్లే తాము ఈ సైనిక చర్యను చేపట్టాల్సి వచ్చిందని ఆయన వివరించారు.

**NSD**

**-------------------------**

**AMARNATH YATRA**

ఈ ఏడాది వార్షిక అమర్‌నాథ్ యాత్ర జులై 3వ తేదీన ప్రారంభమై, రక్షా బంధన్ పండుగ రోజైన ఆగస్టు 28వ తేదీతో ముగుస్తుందని జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రకటించారు. ఈ యాత్ర మొత్తం 57 రోజుల పాటు కొనసాగుతుందని ఆయన తెలిపారు. సామాజిక మాధ్యమ వేదికగా స్పందించిన మనోజ్ సిన్హా, జ్యేష్ఠ పూర్ణిమ సందర్భాన్ని పురస్కరించుకుని భగవంతుని ఆశీస్సుల కోసం జూన్ 29న 'ప్రథమ పూజ' నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ యాత్రకు సంబంధించి ముందస్తు రిజిస్ట్రేషన్లు ఏప్రిల్ 15వ తేదీ నుండి ఆన్‌లైన్  ఆఫ్‌లైన్ పద్ధతుల్లో ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఉన్న జమ్మూ అండ్ కాశ్మీర్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా  యెస్ బ్యాంక్‌లకు చెందిన 554 శాఖలలో రిజిస్ట్రేషన్ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని ఆయన వివరించారు.

**NSD**

**-------------------------**

**ASHA BHOSALE HEALTH UPDATE**

ప్రఖ్యాత గాయని ఆశా భోస్లే అనారోగ్యం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఛాతీ ఇన్ఫెక్షన్  అలసట కారణంగా ఆమె దక్షిణ ముంబైలోని ఒక ఆసుపత్రిలో చేరారు. ఈ నేపథ్యంలో, సామాజిక మాధ్యమ వేదికగా స్పందించిన ప్రధాని మోదీ, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు  ఆమె సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ప్రార్థించారు.ప్రముఖ గాయని ఆశా భోస్లేకు గుండెపోటు రావడంతో ముంబైలోని బ్రీచ్ క్యాండీ

ఆసుపత్రికి తరలించారు. ఆమెను వెంటనే ఆసుపత్రిలో చేర్పించి, ప్రస్తుతం అత్యవసర వైద్య సేవల (EMS) విభాగంలో చికిత్స అందిస్తున్నారు. బ్రీచ్ క్యాండీ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ ప్రతీత్ సందాని తెలిపిన వివరాల ప్రకారం, ఆమె ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని అవసరమైన వైద్య సంరక్షణ అందుతోందని వెల్లడించారు.

**NSD**

-------------------------

**MORN. IPl**

నిన్న రాత్రి చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై 23 పరుగుల తేడాతో విజయం సాధించి చెన్నై సూపర్ కింగ్స్ ఐపీఎల్ 2026లో తమ మొదటి విజయాన్ని నమోదు చేసింది. మరొక మ్యాచ్‌లో, నిన్న సాయంత్రం ముల్లన్‌పూర్‌లోని న్యూ చండీగఢ్‌లో పంజాబ్ కింగ్స్ (PBKS), సన్‌రైజర్స్ హైదరాబాద్ (SRH) జట్టును ఆరు వికెట్ల తేడాతో ఓడించింది. ఈరోజు జరగనున్న మ్యాచ్‌లలో, మధ్యాహ్నం 3:30 గంటలకు లక్నో సూపర్ జెయింట్స్ గుజరాత్ టైటాన్స్ తో, రాత్రి 7:30 గంటలకు ముంబై ఇండియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య పోరు జరగనుంది.

**NSD**

-------------------------

**SHUKLA** **DP-I** **12.04.2026**

**PM - WOMEN RESERVATION**

Prime Minister Narendra Modi has said that the time has come for the implementation of the Women's Reservation Act in its true spirit and the 2029 Lok Sabha elections and Assembly elections are conducted with the quota for women in place. In a letter to the floor leaders of Lok Sabha and Rajya Sabha, ahead of the three-day special sittings of Parliament, Mr. Modi also asked all members to come together in one voice to pass the amendments to the women's reservation law, officially known as Nari Shakti Vandan Adhiniyam.

The Prime Minister, in his letter dated April 11, said that after extensive deliberations, we have reached the conclusion that the time has

now come to implement the Nari Shakti Vandan Adhiniyam in its true spirit across the country. Mr. Modi added that It is imperative that the 2029 Lok Sabha elections and Assembly elections are conducted with women's reservation in place.

The Budget Session of Parliament has been extended, and a special three-day sitting of the House has been convened on April 16 to 18. The Women's Reservation Act will ensure an increase in the number of Lok Sabha seats to 816, of which 273 will be reserved for women. The provision to provide 33 per cent reservation to women in the Lok Sabha and state assemblies was brought by amending the Constitution in 2023.

**RR/PTI/IANS/1045**

**SHUKLA DP-I 12.04.2026**

**PM - TN BJP**

Prime Minister and Senior BJP leader Narendra Modi has said that the BJP Karyakartas in Tamil Nadu have exposed the DMK’s poor governance in the State. In a social media post, Mr Modi congratulated the Tamil Nadu BJP Karyakartas and elaborated on the NDA’s developmental vision for the state. Mr Modi also informed that he will interact with the BJP Karyakartas during the Mera Booth, Sabse Mazboot Samvad programme, tomorrow evening.

**VISHNU/1048**

**SHUKLA DP-I 12.04.2026**

**BJP - WHIP**

Bharatiya Janata Party has issued a three-line whip to all its Members of Parliament in Lok Sabha and Rajya Sabha, directing them to remain present in the House from April 16 to 18 during the upcoming Parliament session. The party has made attendance mandatory and stated that no leave will be granted during this period.

Parliament is scheduled to meet for a three-day special session beginning April 16, with focus on the Women’s Reservation Amendment Bill.

In its communication, the party said that all Union Ministers and

Members must remain present in the House on all three days. It added that members are required to strictly comply with the whip and ensure their uninterrupted attendance.

**RR/ANI/1112**

**SUDHIR::SWATI MP-I 12.04.2026**

**REV. TN ELECTIONEERING**

In Tamilnadu, party leaders are crisscrossing the State to garner votes for their candidates. People are gathering in large numbers for every campaign unmindful of the simmering heat of summer. Evening roadshows and public meetings are also nothing short of the celebration of democracy. Parties continue to thrill people with new accusations and counter accusations.Election officials are assessing the expenditure of each of the contestants. AIADMK led NDA has union ministers campaigning for them. DMK led alliance partners appear together in roadshows and public meetings. BJP leaders have been constantly reminding that the Union Government had been supporting the people of Tamilnadu by implementing major schemes for improving infrastructure, subsidized loans for all sections of the society to make them economically strong. The DMK led alliance has been accusing the BJP for not sharing the revenue and giving a lesser importance to non BJP governments. They have also accused the AIADMK for not standing upto the rights of the State. Actor Vijay and Actor Seeman have been accusing both the AIADMK and DMK for not working for the development of the State. Sasikala, the leader of All India Puratchi Thalaivar Makkal Munnetra Kazhagam In her campaigning said that the Palanisamy led AIADMK will not stand up for the principles of Jayalalithaa. Her alliance has fielded former AIADMK Ministers in her party against the AIADMK .

**<><><>JOY/CHENNAI/MAIL/0658**

**SHUKLA DP-I 12.04.2026**

**AMARNATH YATRA**

The annual Amarnath Yatra will commence on 3rd July this year and conclude on August 28, coinciding with the festival of Raksha Bandhan.

Jammu-Kashmir Lieutenant Governor Manoj Sinha announced that the yatra will span a total of 57 days.

In a social media post, Mr. Sinha said that the Pratham Puja, performed to seek the blessings of Lord Shiva, will be held on June 29 on the occasion of Jyeshtha Purnima. He also said that advance registration for the pilgrimage will begin from 15th of April through both online and offline modes. Registration facilities will be available at 554 branches of banks, including Jammu and Kashmir Bank, Punjab National Bank, State Bank of India and Yes Bank across the country.

**RR/X/1205**

**SHUKLA DP-I 12.04.2026**

**PM-ASHA BHOSLE**

Prime Minister Narendra Modi has expressed concern over the health of renowned singer Asha Bhosle, who has been admitted to a hospital in South Mumbai due to a chest infection and exhaustion. In a social media post, Mr Modi wished her a speedy recovery and prayed for her good health.

**VISHNU/RISHU/1014**

**SUDHIR MP-II**
**12.04.2026**

**MORN. IPL**

In cricket, Chennai Super Kings defeated Delhi Capitals by 23 runs to register their first win of IPL 2026 at MA Chidambaram Stadium in Chennai, last night. Put in to bat first, Chennai Super Kings posted 212 for the loss of two wickets, riding on Sanju Samson’s superb unbeaten 115 off 56 balls and Ayush Mhatre’s 59. In reply, Delhi Capitals were bundled out for 189 in 20 overs, with Tristan Stubbs top-scoring with 60. For Chennai, Jamie Overton picked up a four-wicket haul, while Anshul Kamboj took three wickets. Sanju Samson was named player of the match.

In an another match, Punjab Kings (PBKS) beat Sunrisers Hyderabad (SRH) by six wickets in Mullanpur, New Chandigarh last evening. Batting first, SRH scored 219 runs for six in their 20 overs, with the help of

Abhishek Sharma's 74 off 28 balls. In reply, Punjab overhauled the target, losing four wickets with seven balls to spare, with skipper Shreyas Iyer unbeaten on 69 off 33 balls. With this victory, Punjab Kings becomes the first team in T20 cricket history to successfully chase 200-plus totals 10 times.

In Today's fixtures, Lucknow Super Giants will play against Gujarat Titans at 3:30 PM and Mumbai Indians will take on Royal Challengers Bangalore 7:30 PM.

**<>CB/BAIG/0424**